క్లుప్తంగా

ఐలమ్మ పేరు పెట్టడం హర్షణీయం

వేములవాడరూరల్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు మహిళా కళాశాలకు పెట్టడం హర్షణీయమని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య అన్నారు. మల్లారం గ్రామంలో మాట్లాడుతూ.. ఆమె కుటుంబ సభ్యుల్లో ఒకరికి మహిళా కమిషన్‌లో చోటు కల్పించడం సంతోషకరమన్నారు.

సొంత భవనంలోకి తంగళ్లపల్లి ప్రెస్‌క్లబ్

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి ప్రెస్‌క్లబ్‌ను నూతనంగా నిర్మించిన సొంత భవనంలోకి శుక్రవారం తరలించినట్లు అధ్యక్షుడు ఆంజనేయులు తెలిపారు. రైతువేదిక పక్కన నూతన ప్రెస్‌క్లబ్ భవనంలో మాట్లాడుతూ.. నాయకులు, అధికారులు, ప్రెస్‌మీట్ నిమిత్తం భవనాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రేడియం బోర్డు ఏర్పాటు

తంగళ్లపల్లి: జిల్లెల్ల ఎక్స్ రోడ్డులో ప్రమాదాలను నివారించడానికి శుక్రవారం తంగళ్లపల్లి పోలీసుల ఆధ్వర్యంలో రేడియం బోర్డు ఏర్పాటు చేశారు. ఎస్సై డి.సుధాకర్ మాట్లాడుతూ.. సిరిసిల్ల నుంచి హైదరాబాద్ వెళ్తున్న వాహనాలు రాత్రివేళలో డివైడర్‌కు ఢీకొని ప్రమాదాల బారిన పడే అవకాశమున్నందున రేడియం బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈజీఎస్ సామాజిక తనిఖీ

తంగళ్లపల్లి: మండలంలోని 30 గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన పనుల సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపీవో రాజనర్సు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నుంచి విడతలవారీగా సామాజిక తనిఖీ బృందాలు పర్యటించి పనులను తనిఖీ చేస్తారని అన్నారు.

హిందీ దివస్ వేడుకలు

గంభీరావుపేట: దమ్మన్నపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

బెంచీలు వితరణ

చందుర్తి: చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఇదే గ్రామానికి చెందిన పొంచెట్టి తిరుమల్ అతడి తండ్రి నర్సయ్య జ్ఞాపకార్థం బెంచీలను శుక్రవారం అందజేశారు.

తిరుపతిరెడ్డి పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతాం

చందుర్తి: స్వాతంత్య్ర సమరయోధుడు కామ్రేడ్ గడ్డం తిరుపతిరెడ్డి పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బండపల్లి కామ్రేడ్ గడ్డం తిరుపతిరెడ్డి స్తూపం వద్ద నివాళి అర్పించారు. నాయకులు అనసూర్య, కోకోపేట శాంతక్క తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని 9వ వార్డులో రూ.15వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ లబ్ధిదారు వాగుమడి శారద మహేశ్‌కు అందజేశారు.

ఉచిత వైద్యశిబిరం

ఇల్లంతకుంట: గాలిపెల్లి గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 85 మందికి పరీక్షలు నిర్వహించినట్టు డాక్టర్ కట్ట రమేశ్ పేర్కొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

సిరిసిల్ల అర్బన్: వెంకంపేటలో కౌన్సిలర్ కల్లూరి రాజు ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు తెలిపారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

బోయినపల్లి: మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లు మండల సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ పేర్కొన్నారు. కొత్తపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం ప్రారంభించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఇల్లంతకుంట: అనంతారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను శుక్రవారం సన్మానించారు. సాంబశివుడు, శ్రీనివాసబాబు, రాజశేఖర్, వనపర్తి వెంకటేశం, టి.రవీందర్‌రెడ్డి, రాజు బదిలీ అయ్యారు.

చెడుకు దూరంగా ఉండాలి

వేములవాడఅర్బన్: తిప్పాపూర్ తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. వేములవాడ ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.



కోనరావుపేట: మల్కపేటలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



బోయినపల్లిలోని స్కూల్ అడ్డా గణపతి మండపం వద్ద డ్రెస్ కోడ్‌తో మహిళల దీపాలంకరణ



ముస్తాబాద్ అంజనా యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు



వేములవాడలో 11 టైగర్స్ ఆధ్వర్యంలో కుంకుమార్చనలో మహిళలు



ఇల్లంతకుంటలోని గంగాధర క్షేత్రంలో కుంకుమ పూజలు



వీర్నపల్లి: కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

శరణం గణేశా.. శరణాలయ్యా..

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బొజ్జ గణపయ్య భక్తుల పూజలందుకుంటున్నాడు. శుక్రవారం జిల్లాలోని వినాయక మండపాల వద్ద కుంకుమార్చనలు, అన్నదానాలు, పూజలు చేశారు. నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కోనరావుపేట: కనగర్తిలో లిటిల్‌స్టార్ ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న భక్తులు



గంభీరావుపేట: మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న మహిళలు



ఎల్లారెడ్డిపేట: గణనాథున్ని దర్శించుకున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితరులు



ఎల్లారెడ్డిపేట: పూజలు చేస్తున్న మహిళలు



బోయినపల్లిలో కుంకుమ పూజలు



వేములవాడఅర్బన్: తిప్పాపూర్‌లో కుంకుమ పూజలు



బోయినపల్లి: తడగొండలో 36 రకాల నైవేద్యాలు సమర్పించిన భక్తులు

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



సిరిసిల్ల ఠాణాలో బీఆర్‌ఎస్ నాయకుల నినాదాలు



వేములవాడ పోలీస్ స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు



ఎల్లారెడ్డిపేటలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ అధిష్టానం పిలుపు మేరకు సిరిసిల్ల నుంచి ఆ పార్టీ నేతలు హైదరాబాద్‌కు తరలివెళ్లకుండా పోలీసులు కట్టడి చేశారు. శుక్రవారం ఉదయం నుంచే పోలీసులు నాయకులు హైదరాబాద్ తరలుతున్నట్లు సమాచారంతో నేరుగా వారి ఇళ్లకు వెళ్లారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ముఖ్య నాయకులు గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, సబ్బని హరీశ్, కౌన్సిలర్ దార్ల సందీప్, గుండ్లపెల్లి పూర్ణచందర్, మ్యాన రవి తదితరులు పోలీస్ స్టేషన్‌లో నినాదాలతో హోరెత్తించారు.

వేములవాడ: వేములవాడలోని బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు కందుల క్రాంతికుమార్, మైలారం రామును ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఠాణాలో ఉంచారు. మధ్యాహ్నం వదలిపెట్టినట్లు వారు చెప్పారు.

తంగళ్లపల్లి/ఎల్లారెడ్డిపేట/రుద్రంగి: రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. ఎల్లారెడ్డిపేట మండలంలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులను ముందస్తుగా అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. వ్యక్తిగత పూచీపై విడుదలైన తర్వాత విలేకరులతో మాట్లాడారు. అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వరుస కృష్ణహరి, పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సందీప్, సింగిల్‌విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు అందె సుభాష్, సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకటనరసింహారెడ్డి, నమిలికొండ శ్రీనివాస్, ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి, ఎనగందుల నరసింహులు, తిరుపతినాయక్ ఉన్నారు.

తంగళ్లపల్లిలో..

పలువురు బీఆర్‌ఎస్ నాయకులను తంగళ్లపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ జెడ్పీటీసీ కోడి అంతయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఉన్నారు.

రుద్రంగిలో..

రుద్రంగి మండలంలో బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు. రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు దెగావత్ తిరుపతి, దయ్యాల కమలాకర్, పీసరి చిన్న భూమయ్య, నాయకులు గంగం మహేశ్, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేశ్ ఉన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, సురేందర్రావు, నర్సింహారెడ్డి, బాలయ్య, సంతోష్‌రావు, మల్లేశ్, మనోహర్, అన్వర్, లక్ష్మణ్ తదితరులున్నారు.

చందుర్తి: మాజీ ఎంపీపీ భర్త బైరగోని రమేశ్, మాజీ వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్యను అదుపులోకి తీసుకున్నారు. సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

గంభీరావుపేట: అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు వెంకటస్వామిగౌడ్, గంధ్యాడపు రాజు, చిట్టంపల్లి భిక్షపతి, ఎగదండి స్వామి, రత్నాకర్ ఉన్నారు.

కోనరావుపేట: కోనరావుపేటకు చెందిన సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, కొలనూర్ సింగిల్‌విండో చైర్మన్ సంకినేని రాంమోహన్‌రావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ సర్పంచ్ వెన్నమనేని వంశీకృష్ణరావును అదుపులోకి తీసుకున్నారు.

ఇల్లంతకుంట: ముందస్తు అరెస్టు చేయడం సరికాదని ఇల్లంతకుంట మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల యూత్ విభాగం అధ్యక్షుడు బుర్ర సూర్యగౌడ్ ఆరోపించారు.

సిరిసిల్ల అర్బన్: పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడికి నిరసనగా పట్టణంలోని చేనేత విగ్రహం వద్ద చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు. బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ మాట్లాడారు. నాయకులు మట్టె శ్రీనివాస్, కోడం వెంకటేశ్, వావిలాల సాయి తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

బోయినపల్లి: మండలంలో గణపతి నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం గణపతి మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు.

వేములవాడరూరల్: వినాయక నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో జరపాలని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఎస్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్లో వేములవాడ రూరల్ మండలానికి చెందిన వినాయక మండపాల నిర్వాహకులతో ఎస్‌ఐ మారుతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

శాంతియుతంగా..

కోనరావుపేట: గణేశ్ నిమజ్జనం వేడుకలు శాంతియుతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సై శేఖర్‌రెడ్డి అన్నారు. కోనరావుపేట రైతువేదికలో మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని వైశ్య భవన్లో మండలంలోని వినాయక మండప నిర్వాహకులతో ఇల్లంతకుంట ఎస్సై సమావేశం నిర్వహించారు.

సీతారాం ఏచూరికి నివాళి

వేములవాడ: సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపం ప్రకటిస్తూ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. వేములవాడ డివిజన్ నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి, ముక్తికాంత అశోక్, మల్లారపు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీపీఎం, సీఐటీయూ, ఎస్‌ఎఫ్‌ఐ సభ్యులు నివాళి అర్పించారు. వర్కోలు మల్లయ్య, సావనపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్‌లో..

ముస్తాబాద్: సీతారాం ఏచూరికి మండల కేంద్రంలో నాయకులు నివాళి అర్పించారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఏచూరి సేవలను కొనియాడారు.



వేములవాడ: నివాళి అర్పిస్తున్న నాయకులు

వేములవాడఅర్బన్: వేములవాడ డివిజన్ కమిటీ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడారు. సామాల్ల సాయిభరత్, కడారి శివ, కార్తీక్, సాయికుమార్, సాయి అనురాజ్ తదితరులున్నారు.

క్రీడాకారులకు బహుమతులు అందజేత

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ మండల పరిధిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం విప్ ఆది శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. అనుపురం గ్రామంలో ఎన్‌సీవై యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతిని విప్ దర్శించి పూజలు చేశారు.

కోనరావుపేట: పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయుడు వినోద్‌కుమార్ అన్నారు. కనగర్తి ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ముగిశాయి.

కార్యవర్గం ఎన్నిక

తంగళ్లపల్లి: మండెపల్లి రెడ్డి యూత్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నేభూరి ప్రశాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పాణ్యాల దుర్గారెడ్డి, కోశాధికారిగా రావులపల్లి వెంకటరెడ్డి, సభ్యులుగా నెబూరి రాంరెడ్డి, సరేశ్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, సత్తు మహిపాల్‌రెడ్డి, నిమ్మ రాంమోహన్‌రెడ్డి, కడారి మనోజ్‌రెడ్డి, ఆసాని దేవిరెడ్డి, ధర్మారెడ్డి, మహేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

కోనరావుపేట: వట్టిమల్లలో గౌడ సంఘం అధ్యక్షుడిగా జవ్వాజి చిన్న తిరుపతిగౌడ్ ఎన్నికయ్యారు. శుక్రవారం సమావేశమైన కార్యవర్గ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గొల్లపల్లి తిరుపతిగౌడ్, కోశాధికారిగా గొల్లపల్లి సాయికుమార్, సలహాదారుగా విక్కుర్తి ఎల్లయ్య, సభ్యులుగా గుండ రమేశ్, విక్కుర్తి కృష్ణ, పాలకుర్తి నారాయణ తదితరులు ఎన్నికయ్యారు.

మండల అధ్యక్షుడిగా కృష్ణహరి

ఎల్లారెడ్డిపేట: పీఆర్‌టీయూఎస్ మండల అధ్యక్షుడిగా గరుగుల కృష్ణహరి ఎన్నికయ్యారు. వెంకటాపూర్ పాఠశాలలో పీఆర్‌టీయూఎస్ సర్వసభ్య సమావేశంలో ఎన్నికలు జరిగాయి. ప్రధాన కార్యదర్శిగా బొల్లి భగవాన్, అసోసియేట్ అధ్యక్షుడిగా గోలి ఆనంద్, మహిళా ఉపాధ్యక్షురాలిగా త్రివేణి, ఉపాధ్యక్షులుగా తిరుపతి, మల్లారెడ్డి, కార్యదర్శులుగా జయరాం, షఫీ, మహిళా కార్యదర్శిగా కల్పన, ఉదయశ్రీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆనంద్ తెలిపారు.

కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలి

వీర్నపల్లి: గత ప్రభుత్వం హయాంలో క్షేత్రస్థాయిలో గ్రౌండింగ్ చేసి సెలెక్షన్ ప్రక్రియ పూర్తి చేసుకొని సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులకు ఇంతవరకు సబ్సిడీ బ్యాంకుల్లో జమ చేయలేదని, ఆయా శాఖల ద్వారా నిధులు కేటాయించి వాటిని దారి మళ్లిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బిడ్డలకు అన్యాయం చేస్తున్నారని బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ అన్నారు. గర్జనపల్లి గ్రామంలో శుక్రవారం మాట్లాడుతూ.. నిధులు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.



గంభీరావుపేట: మండల కేంద్రంలోని వెంకటాద్రి చెరువు కట్టపై నడవడానికి వీల్లేకుండా ముళ్ల పొదలు అడ్డుగా పెరిగాయి. ఉదయం, సాయంత్రం మార్నింగ్ వాకర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలాల్లోకి వెళ్లే రైతులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి అడ్డుగా పెరిగిన ముళ్ల పొదలు, చెట్ల కొమ్మలను తొలగించాలి. – పెద్దవేని వెంకటి, రైతు, గంభీరావుపేట

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజేందర్, ఎంపీడీవో, సెల్ నం.: 9989930730

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626



చెరువు నీరు వృథా

ఇల్లంతకుంట: జవారిపేట గ్రామ నల్లకుంట చెరువు మత్తడి లీకేజవుతూ చెరువులోని నీరు వృథాగా పోతోంది. గాలిపెల్లి, జవారిపేట గ్రామాల మధ్య ఉన్న చెరువులో నీటి నిలువ ఉంటే.. ఆయకట్టు ప్రాంతంలోని రైతుల వ్యవసాయ బోరు బావుల్లో నీరు సమృద్ధిగా ఉండి పంట పొలాలకు అందుతుంది. నల్లకుంట చెరువు మత్తడి పైనుంచి నీరు దిగువ ప్రాంతానికి పోతోంది.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	03	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	30	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	10	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	20	560
నందీశ్వర సూట్స్	03	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	30	448
పార్వతీపురం స్పెషల్	10	672
పార్వతీపురం సాధారణ	05	336

– వేములవాడ

సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలి

వేములవాడరూరల్: భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి కోరారు. మండల పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తిరుపతి పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. చెట్టిపల్లి రవికిషోర్, బూరుపల్లి పరమేశ్ తదితరులున్నారు.



సభ్యత్వ నమోదులో పాల్గొన్న బీజేపీ నాయకులు

అభ్యంతరాలుంటే నమోదు చేసుకోవాలి

రుద్రంగి: మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డులవారీగా ఓటర్ల జాబితాను ప్రచురితం చేశామని ఎంపీడీవో నటరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యంతరాలుంటే ఈనెల 21 లోపు కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు.

వేములవాడరూరల్: మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు జాబితా అతికించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.

గంభీరావుపేట: రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు శుక్రవారం ముసాయిదా ఓటరు జాబితాను ప్రదర్శించారు. మండల పరిషత్, పంచాయతీ కార్యాలయాల్లో జాబితాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రాజేందర్, ఎంపీవో రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు.

తెలంగాణ పేరుతో బ్లాక్ మెయిలింగ్

ముస్తాబాద్: తెలంగాణ సెంటిమెంట్ పేరుతో బీఆర్‌ఎస్ నాయకులు మళ్లీ బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంటు కోకన్వీనర్ కనిమెని చక్రధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్లో మాట్లాడారు.

దెయ్యాలు వేదాలు వల్లించినట్లు..

ఎల్లారెడ్డిపేట: బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు షేక్ గౌస్, చెన్ని బాబు, బాల్‌రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, నరేందర్ తదితరులున్నారు.

డీఆర్‌సీసీ నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్లటౌన్: ఏడాది కాలంపాటు సిరిసిల్ల తడి, పొడి చెత్త సేకరణ కేంద్రం(డీఆర్‌సీసీ) నిర్వహణకు మహిళా సమాఖ్య సంఘాల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్ తెలిపారు. ఈనెల 17 నుంచి 24 సాయంత్రం 5 గంటల్లోగా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు అందించాలని కోరారు.

నేటి నుంచి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు

బోయినపల్లి(చొప్పదండి): జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు ఈనెల 14, 15ల్లో హైదరాబాద్‌లో జరుగుతాయని రాష్ట్ర కమిటీ సభ్యుడు రామరాజు, జిల్లా అధ్యక్షుడు గుర్రం ఆంజనేయులు, కార్యదర్శి సంపతి రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కృష్ణయ్యకు నివాళి

సిరిసిల్ల అర్బన్: కామ్రేడ్ ఎన్‌వీ కృష్ణయ్య వర్ధంతిని ఏఎఫ్‌టీయూ నాయకులు శుక్రవారం నిర్వహించారు. తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకుడు భావనాల రవీందర్ మాట్లాడుతూ.. కృష్ణయ్య 1989 నుంచి 1994 వరకు సిరిసిల్ల శాసన సభ్యుడిగా పని చేసి ప్రజల మన్ననలు పొందాడని గుర్తు చేశారు. నాయకులు బొద్దుల శ్రీహరి, ఆకలి సత్తయ్య, తడక రాములు, వేముల రాజేశం, గుజ్జ దేవదాస్, ముత్తంగి వసంతం తదితరులు పాల్గొన్నారు.